భారతీయ ప్రజాస్వామ్యం

1 మార్కు ప్రశ్నలు

1. సార్వత్రిక వయోజన ఓటింగ్ హక్కు అనగానేమి?

జ।। కుల, మత, జాతి వివక్షతలు లేకుండా 18సం।।లు నిండిన వయోజనులందరికీ ఓటు హక్కును కల్పించడాన్నీ సార్వత్రిక వయోజన ఓటింగ్ హక్కు అంటారు.

2. ఎన్నికల మేనిఫెస్టో అనగానేమి?

జ।। ఎన్నికల ముందు రాజకీయ పార్టీలు తాము చేయదలచుకొన్న ప్రజాహిత కార్యక్రమాలని, సిద్ధాంతాలని బహిర్గతపరచే పత్రాన్ని 'ఎన్నికల మేనిఫెస్టో' అంటారు.

3. ప్రజాస్వామ్యం అంటే ఏమిటి?

జ।। ప్రజాస్వామ్యాన్ని ఆంగ్లంలో డెమోక్రసీ అంటారు. ఈ పదం డెమోస్, క్రేషియో అనే గ్రీకు పదాల నుంచి పుట్టింది. డెమోస్ అనగా ప్రజలు, క్రేషియో అనగా పరిపాలన అని అర్థం.

4. ఎలక్టోరేట్ అంటే ఏమిటి?

జ।। ఓటర్ల సముదాయాన్ని ఎలక్టోరేట్ అంటారు.

5. ప్రజాస్వామ్యంలో ప్రజాభిప్రాయానికున్న పాత్ర ఏమిటి?

జ।। ప్రజాపతి అధికార కార్యకలాపాలని ప్రజాభిప్రాయం సమీక్షిస్తుంది. ప్రభుత్వం సరైన చట్టాలు చేయడంలో ప్రజాభిప్రాయం సహకరిస్తుంది.

2 మార్కుల ప్రశ్నలు

1. ప్రజాస్వామ్య ప్రాతిపదిక సూత్రాలు ఏవి? (లేదా) ప్రజాస్వామ్యం, మూల అంశాలు ఏమిటి?

జ।। – ప్రజాస్వామ్యంలో ప్రభుత్వానికి పరిమితులుంటాయి.
– అందరికి న్యాయసూత్రాలు వర్తిస్తాయి. అంటే సమన్యాయ పాలన అమల్లో ఉంటుంది.
– భిన్నాభిప్రాయాల్ని గుర్తించే ప్రాతిపదికగా ప్రజాస్వామ్యం పనిచేస్తుంది.
– ప్రజాస్వామ్యాన్ని విజయవంతం చేయడానికి జాగరూకులైన ప్రజావళి అవసరం. భాధ్యతాయుత విజ్ఞాన సంపద ఉన్న నాయకత్వం ఎంతైనా అవసరం.

2. సాధారణ ఎన్నికలకి, మధ్యంతర ఎన్నికలకి మధ్య భేదం ఏమిటి?

జ।। – దేశంలో అన్ని నియోజక వర్గాల్లో నీర్ణీతకాల పరిమితిని అనుసరించి జరిగే ఎన్నికల్ని సాధారణ ఎన్నికలు అంటారు. మనదేశంలో లోక్‌సభకి, రాష్ట్ర శాసనసభలకి 5సం।। కోసారి సాధారణ ఎన్నికలు జరుగుతాయి.
– లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభలు 5సం।। కాలవ్యవధిలోపే రద్దయితే అప్పుడు నిర్వహించే

ఎన్నికలని మధ్యంతర ఎన్నికలు అంటారు.

– రెండు సాధారణ ఎన్నికల మధ్యకాలంలో ఏర్పడిన ఒకటి (లేదా) కొన్ని ఖాళీలకు నిర్వహించే ఎన్నికలని ఉపఎన్నికలు అంటారు.

3. ఎన్నికల్లో జరిగే అనుచిత వ్యవహారాలని పేర్కొనండి?

జ।। – ఎన్నికల్లో ధన ప్రలోభం

– మత, కుల, తెగ పేరుతో ఓట్లను కోరడం

– ఎన్నికల్లో ప్రభుత్వ యంత్రాంగాన్ని వాడుకోవడం.

– ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు చేరవేయటానికి వాహనాలని ఏర్పాటు చేయడం

– ఎన్నికల సంఘం అనుమతించిన నిధుల కన్నా అధికమొత్తంలో నిధులని ఖర్చుచేయడం.

– బ్యాలెట్ పెట్టెల్ని తీసుకు పోవడం వంటివి ఎన్నికల్లో అనుచిత ప్రవర్తనలు.

4. మార్కుల ప్రశ్నలు

1. ప్రజాస్వామ్య ప్రభుత్వ విధానాలకి సంబంధించిన వరకూ భారతీయులకు ఉన్న విశ్వాసాలేవి?

(లేదా)

ప్రజాస్వామ్య ప్రాతిపదిక సూత్రాలు (లేదా) మూల సూత్రాలు వివరించండి?

జ।। – **పరిమితులు ఉన్న ప్రభుత్వం:** ప్రభుత్వాల నిరంకుశ చర్యల్ని నిరోధించటానికి స్వేచ్ఛ, హక్కులు ఉన్నాయి. దేశ ప్రాథమిక – న్యాయసూత్రాల సమూహార రూపమైన రాజ్యాంగం ప్రభుత్వ అధికారాలకు పరిమితి విధించింది.

– **సమన్యాయ పాలన:** ప్రజాస్వామ్యంలో పౌరులందరు సమానమే. జన్మ వల్ల (లేదా) సంపద వల్ల ప్రత్యేక హక్కుల్ని పొందేందుకు శాసనాలు అనుమతించవు.

– **భిన్నాభిప్రాయ ప్రాముఖ్యత:** స్వేచ్ఛగా చర్చల్లో పాల్గొనే హక్కు కలిగిఉండటం వల్ల అధికారులు భిన్నాభిప్రాయాల్ని గుర్తించాల్సి ఉంటుంది.

– **జాగరూకులైన ప్రజావళి:** అధికారంలో ఉన్న వారి నుంచి తమ హక్కుల్ని కాపాడుకోవడానికి ప్రజలంతా అప్రమత్తతతో ఉండాలి.

– **ప్రజాభిప్రాయ పాత్ర:** ప్రజలు అధికారులకు ప్రజాప్రతినిధులకు తమ అభిప్రాయాలని, విన్నపాలని అందించాలి.

– **నాయకత్వ పాత్ర:** ప్రజాస్వామ్యంలో సహనశీలత, విజ్ఞాన సంపద ఉన్న బాధ్యతాయుత నాయకత్వం అవసరం.

– **సామాజిక, ఆర్థిక సమానత్వం:** అత్యున్నత స్థాయిలో సామాజిక, ఆర్థిక సమానత్వం ఉండడం నిజమైన ప్రజాస్వామ్యానికి ప్రాతిపదిక.

2. **భారతదేశంలో ఎన్నికల సంఘం నిర్వహించే విధులని వివరించండి?**

జ॥ ఎన్నికల సంఘం విధులు:

- దేశంలో లోక్‌సభ, రాజ్యసభలకు, రాష్ట్రంలో రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు నిర్వహిస్తుంది.
- దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాలని సిద్ధం చేస్తుంది. వాటిని ఎన్నికల ముందు పునఃపరిశీలిస్తుంది.
- బ్యాలెట్ పత్రాలను ముద్రిస్తుంది.
- రాజకీయ పార్టీలకు చిహ్నాలని కేటాయిస్తుంది. ఆయా పార్టీలు ఎంచుకొన్న చిహ్నాన్ని ఆమోదిస్తుంది.
- పోలింగ్ కేంద్రాల్ని ఏర్పాటు చేసి, పోలింగ్ సిబ్బందిని నియమిస్తుంది.
- పోలింగ్ పూర్తైన తర్వాత బ్యాలెట్ బాక్సుల్ని భద్ర పరచి, కౌంటింగ్ నిర్వహించి ఎన్నికల ఫలితాల్ని ప్రకటిస్తుంది.
- రిగ్గింగ్ జరిగిన నియోజక వర్గాల్లో తిరిగి ఎన్నికల్ని నిర్వహిస్తుంది.
- పొలింగ్‌కు సంబంధించిన ఫిర్యాదుల్ని స్వీకరిస్తుంది. వాటిపై చర్య తీసుకుంటుంది.

బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. **డెమోక్రసీ (ప్రజాస్వామ్యం) అనే పదం ఏ భాష నుంచి గ్రహించినది.**

ఎ) లాటిన్ బి) గ్రీకు సి) ఫ్రెంచి డి) స్పానిష్

2. **ప్రపంచంలో పెద్ద ప్రజాస్వామ్య దేశం**

ఎ) అమెరికా బి) ఇంగ్లండ్ సి) ఫ్రాన్స్ డి) ఇండియా

3. **భారత దేశంలో లోక్‌సభ సభ్యుల కాల పరిమితి**

ఎ) 6 సం॥లు బి) 5 సం॥లు సి) 4 సం॥లు డి) 7 సం॥లు

4. **మొట్ట మొదటి సారిగా స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగిన సం॥**

ఎ) 1880 బి) 1822 సి) 1887 డి) 1884

5. **కేంద్రంలో ఎగువసభ**

ఎ) లోక్‌సభ బి) రాజ్యసభ సి) శాసన సభ డి) విధాన సభ

6. **భారతదేశంలో ఏ రకమైన పాలన ఉంది**

ఎ) అధ్యక్ష పాలన బి) నియంతృత్వ పాలన
సి) పార్లమెంటరీ పాలన డి) ప్రభువుల పాలన

7. **మొట్ట మొదటి సాధారణ ఎన్నికలు జరిగిన సం॥**

ఎ) 1950 బి) 1952 సి) 1953 డి) 1954

8. **పోలింగ్ కేంద్ర అధికారి**

ఎ) రిటర్నింగ్ అధికారి బి) కలెక్టర్ సి) ప్రిసైడింగ్ అధికారి డి) M. R. O

9. రాజ్యాంగంలోని ఏ అధికరణంలో వయోజన ఓటు హక్కు ప్రస్తావన ఉంది.

ఎ) ఆర్టికల్ 325 బి) ఆర్టికల్ 326 సి) ఆర్టికల్ 327 డి) ఆర్టికల్ 328

10. మనదేశంలో సార్వత్రిక ఎన్నికలు ఎన్ని సం॥లకు ఓసారి జరుగుతాయి.

ఎ) 6 సం॥ బి) 5 సం॥ సి) 4 సం॥ డి) 3 సం॥

11. రాజ్యసభ సభ్యుల పదవీకాలం

ఎ) 5 సం॥ బి) 6 సం॥ సి) 4 సం॥ డి) 9 సం॥

12. ఎలక్టొరేట్ అనగా

ఎ) ఓటర్ల సముదాయం బి) ఓటు హక్కు

సి) బ్యాలెట్ బాక్స్ డి) ఏదికాదు.

జవాబులు

1. బి 2. డి 3. బి 4. డి 5. బి 6. సి 7. బి 8. సి 9. బి 10. బి 11. బి 12. ఎ

ఖాళీలని పూరించండి

1. 'ప్రజల యొక్క ప్రజల చేత, ప్రజల కొరకు పనిచేసే ప్రభుత్వమే ప్రజాస్వామ్యం' అని అన్నది.....
2. ప్రజాస్వామ్యంలో అతున్నత అధికారం .....కి చెందుతుంది
3. ఎలక్టోరేట్ అనగా .....
4. రాజ్యసభ సభ్యులు ..... పద్ధతిలో ఎన్నికౌతారు.
5. రాజకీయ పక్షాలకు చిహ్నాల్ని కేటాయించేది .....
6. భారతదేశ ప్రస్తుత ఎన్నికల కమీషనర్ .....
7. నియోజక వర్గంలో ఎన్నికలు నిర్వహించే అధికారి .....
8. భారతదేశంలో మొట్టమొదటి సార్వత్రిక ఎన్నికలు జరిగిన సం॥ .....
9. భారతదేశంలో 2009 లో జరిగిన సాధారణ ఎన్నికలు ఎన్నోవి.....
10. నేషనల్ కాన్ఫరెన్స్ .....కు చెందిన ప్రాంతీయ పార్టీ.
11. ఆధునిక ప్రజాస్వామ్య దేశాల్లో ప్రభుత్వ రూపం. .....
12. వయోజన ఓటింగ్ హక్కు అంటే .....
13. అనుచిత ప్రవర్తనల ద్వారా ఓట్లను సంపాదించడాన్ని ..... నేరంగా పరిగణిస్తారు.
14. అధికారంలో ఉన్న రాజకీయ పక్షాన్ని ..... అంటారు.
15. మన రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీకి ఉదా. .....
16. ఎన్నికలకోసం దేశంలోని ప్రాంతీయ విభాగాల్ని విభజించడం .....

17. మొట్ట మొదటి సారిగా ప్రాంతీయ మండలాలకు ఎన్నికలు జరిగిన సం॥ .....
18. ప్రస్తుత లోక్ సభ స్పీకర్ .....
19. ప్రస్తుత శాసనసభ స్పీకర్ .....
20. స్థానిక సంస్థలకు మొదటిసారిగా ఎన్నికలు జరిగిన సం॥ .....

జవాబులు

1. అబ్రహాం లింకన్ 2. ప్రజలది 3. ఓటర్ల సముదాయం 4. పరోక్ష
5. ఎన్నికల సంఘం 6. S. Y ఖురేషి 7. రిటర్నింగ్ అధికారి 8. 1952 9. 15
10. జమ్మూకాశ్మీర్ 11. ప్రాతి నిధ్య ప్రభుత్వం
12. 18 సం॥ నిండిన వారి కుల, మత, లింగ వివక్షత లేకుండా ఓటు హక్కు ఇవ్వడం.
13. ఎన్నికల 14. అధికార పక్షం 15. తెలుగుదేశం 16. నియోజక వర్గాలు 17. 1892
18. శ్రీమతి మీరా కుమార్ 19. నాదెండ్ల మనోహర్ 20. 1884

జతపరచండి

1. వయోజన ఓటింగ్ హక్కు ( ) ఎ) ఎలక్టోరేట్
2. 13 సాధారణ ఎన్నికలు ( ) బి) 2004
3. మొదటి సాధారణ ఎన్నికలు ( ) సి) 1999
4. 14 సాధారణ ఎన్నికలు ( ) డి) 326వ నిబంధన
5. ఓటర్ల సముదాయం ( ) ఇ) 1952

జవాబులు

1. డి 2. సి 3. ఇ 4. బి 5. ఎ

2.

1. జాతీయ పార్టీ ( ) ఎ) రాజ్యసభ
2. 15వ సాధారణ ఎన్నికలు ( ) బి)భా.జా.పా
3. ఎగువసభ ( ) సి) లోక్‌సభ
4. ప్రాంతీయ పార్టీ ( ) డి) 1952
5. దిగువ సభ ( ) ఇ) తెలుగుదేశం

జవాబులు

1. బి 2. డి 3. ఎ 4. ఇ 5. సి